ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి

నంద్యాల
జిల్లా వార్తలు 5
శుక్రవారం 16 ఆగస్టు 2024


జాతీయపతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం

- రాష్ట్ర పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన





నంద్యాల (కల్చరల్), ఆగస్టు 15: ప్రజా సమస్యలకు చక్కటి పరిష్కారం చూపి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. నంద్యాలలో గురువారం ఉదయం గవర్నమెంట్ డిగ్రీ కాలేజి మైదానంలో 78 వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ జి రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, మంత్రి పరేడ్ గ్రౌండ్‌లో సివిల్, ఏఆర్, ఫైర్, ఫారెస్ట్, హోంగార్డ్సు కవాతు, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ప్రభుత్వ శకటాలు, స్టాల్స్‌ను సందర్శించారు. కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో పద్మజ, పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాల విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల సభ్యులను శాలువాలు, పూలదండలతో సన్మానించి పండ్లు, మిఠాయిలు బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషిచేసేందుకు ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఎన్‌టీఆర్ భరోసా పింఛను పథకం కింద ఆగస్టు మాసంలో 2,19,863 మంది లబ్దిదారులకు 92.88 కోట్ల రూపాయలు పంపిణీ చేశామన్నారు. జిల్లాలో 24-25సంవత్సరంలో పీఎం కిసాన్ పెట్టుబడి సాయం కింద 1,96,000 వేల మంది రైతు కుటుంబాలకు 39.20 కోట్ల రూపాయలు అందజేశామన్నారు. పంట రుణాల కింద రూ.2,874 కోట్ల లక్ష్యానికి గాను 94వేల మంది రైతులకు రూ.1300 కోట్ల రూపాయల పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందజేశామన్నారు. జిల్లాలో ప్రశుగ్రాస ఉత్పత్తి విత్తనాలను క్షేత్రస్థాయిలో 75శాతం రాయితీతో రైతన్నలకు పంపిణీ చేస్తామన్నారు. బనగానపల్లెలో 15 కిమీ మేర ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల నిమిత్తం రూ.35 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కేంద్ర రహదారుల నిధుల కింద జిల్లాలో దాదాపు రూ.255 కోట్లతో 10 రోడ్ల పనుల ప్రతిపాదనలు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖకు పంపామన్నారు. అలాగే 9 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులకు అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా ప్రతిపాదనలు పంపామన్నారు. బొమ్మలసత్రం నుండి నూనెపల్లె బ్రిడ్జి వరకు 2.5 కిలోమీటర్లు నాలుగు లేన్ల రహదారి పనులకు 19 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసిందన్నారు. జలవనరుల రాజధాని అయిన శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగునీటి కాలువల ద్వారా 5,40,766 ఎకరాలకు సాగునీరు అందించామన్నారు. కెసి కెనాల్ కింద 1,69,745 వేల ఎకరాలకు, ఎస్‌ఆర్‌బిసి కాలువ ద్వారా 1,53,936వేల ఎకరాలకు, తెలుగుగంగ పథకం కింద 1,24,459 వేల ఎకరాలకు, 38 ఎత్తిపోతల పథకాల ద్వారా 58,075 ఎకరాలకు, సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 21,300 ఎకరాలకు, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువ ద్వారా 2000 ఎకరాలకు సాగునీరు విడుదల చేస్తున్నామన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా ఈ ఏడాది జిల్లాలో ఇప్పటి వరకు రూ.17.44 కోట్లు ఖర్చుచేసి 9,287 మందికి శస్త్ర చికిత్సలు అందించామన్నారు. ఈ ఆర్థిక సంవత్సంలో ఉపాధి హామీ పథకం కింద 2,50,000 కుటుంబాలకు జాబ్‌కార్డులు మంజూరు చేసి 2,42,000 మంది ఉపాధి వేతనదారులకు పనిదినాలు కల్పించి రూ.112 కోట్లు వేతనాల రూపంలో చెల్లించామన్నారు.

ఆకట్టుకున్న స్టాల్స్: ఆగస్టు 15 వేడుకలలో భాగంగా పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఆకట్టుకున్నాయి. వీటిలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌కు ప్రథమ బహుమతి డ్వామా, ద్వితీయ బహుమతి ఉద్యానశాఖ, తృతీయ బహుమతి డీఆర్డీయే శాఖలకు మెమెంటోలును మంత్రి, కలెక్టర్ అందజేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు: పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా నంద్యాల జిల్లా రెండవ స్వాతంత్ర వేడుకలలో కేశవరెడ్డి విద్యాసంస్థలు, గురురాజస్కూల్, ఎపిటిడబ్లూఆర్ఎస్, జ్యోతి ఇంగ్లీషు మీడియం స్కూల్, నంద్యాల ప్రభుత్వబాలికల పాఠశాల, చాగలమర్రి కేజీబీవీ విద్యార్థులు పలు పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పలు శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉత్తమసేవలందించిన వారికి ఉత్తమ సేవా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అన్ని శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ జి రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, జాయంట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్‌ఓ పద్మజ, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్, ఎవో రవికుమార్, నంద్యాల తహశీల్‌దారు ప్రియదర్శిని, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొని సందర్శించారు.

శకటాల ప్రదర్శన

శకటాల ప్రదర్శనలో పాల్గొన్న పోలీసు శాఖ వారి వజ్ర, డిఆర్‌డిఏ, డ్వామా, వ్యవసాయం, స్త్రీ సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గనులు భూగర్భ జల శాఖ, పర్యాటక శాఖ, విద్యా వైద్య ఆరోగ్యం, ఉద్యానవనం, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్, అగ్నిమాపక తదితర డిపార్ట్‌మెంట్ శకటాలు ప్రదర్శనలలో పాల్గొన్నాయి. వీటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా గ్రామీణ నీటి సరఫరా, విద్యాశాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖలకు మంత్రి మెమెంటోలను అందజేశారు.


ప్రసంగిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి


స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సన్మానం


పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి


సాయుధ దళాల కవాతు


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు


పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి బీసీ




సాంస్కృతిక ప్రదర్శనలు


సాంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా ప్రథమ బహుమతి అందుకున్న విద్యార్థులతో మంత్రి బీసీ, కలెక్టర్, ఎస్పీ

శ్రీశైలంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

శ్రీశైలం, ఆగస్టు 15: శ్రీశైలం దేవస్థానం పరిపాలనా కార్యాలయ భవనం ఆవరణంలో జీతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా మహాగణపతి పూజ చేసి అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. దేవస్థానం భద్రతా సిబ్బంది, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, హోంగార్డ్ సిబ్బంది వందనం చేశారు. తరువాత దేవస్థానం కార్యనిర్వహణ అధికారి డి.పెద్దిరాజు పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఈవో పెద్దిరాజు ప్రసంగిస్తూ గత సంవత్సరకాలంలో దేవస్థానం సాధించిన ప్రగతిని వివరించారు. భక్తులకు సదుపాయాల కల్పన, క్షేత్రాభివృద్ధి మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న ఈవో

- కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రీశైలం పాతాళగంగలోని కృష్ణానదిలో ఏపీ టూరిజం, మత్స్యకారుల శాఖలు సంయుక్తంగా 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెప్పలు, బోట్లపై జాలర్లు, సిబ్బంది జాతీయ జెండాలతో కృష్ణనదిపై ప్రత్యేక ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శనలో దాదాపుగా 20 తెప్పలు, రెండు బోట్లు ఉన్నాయి. కార్యక్రమంలో హరితా రిసార్ట్ మేజర్ పవన్ కొనిదల, రోప్‌వే, బోటింగ్ మేనేజర్ పెంచలరెడ్డి, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ భరత్ లాల్ నాయక్, సుమలత, అలోక్, జాలర్ల నాయకులు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.


కృష్ణా నదిపై బోట్లలో జెండాను ప్రదర్శిస్తున్న జాలర్లు, సిబ్బంది

23 మంది ఎస్ఐల బదిలీ

కర్నూలు, ఆగస్టు 15: నంద్యాల జిల్లాలో 23 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు నంద్యాల ఎస్పీ గురువారం తెలిపారు.

ఎస్ఐ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
బిటీ వెంకట సుబ్బయ్య	గడివేముల	నందివర్గం
సి.రమణయ్య	చాగలమర్రి	సంజామల
బి.భూపాలుడు	వీఆర్,నంద్యాల	రేవనూరు
ఎం.డానియేల్ రాజు	వీఆర్,నంద్యాల	నంద్యాల వన్‌టౌన్
యు.వెంకట ప్రసాద్	వీఆర్, నంద్యాల	గోస్పాడు
బి.సురేష్	దొర్నిపాడు	నంద్యాల టూటౌన్
యు.వరప్రసాద్	గడివేముల	రుద్రవరం
సీసీ నాగార్జున రెడ్డి	గోస్పాడు	గడివేముల
పి.నాగార్జున	వీఆర్, కర్నూలు	జలదుర్గం
జి.లక్ష్మణ్‌రావు	శ్రీశైలం వన్‌టౌన్	ఎస్.రాచర్ల
బి.మధుసూదన్	కర్నూలు త్రీటౌన్	ప్యాపిలి
కె.మమత	డోన్ టౌన్	డోన్ రూరల్
పి.సుధాకర్ రెడ్డి	డోన్ రూరల్	నంద్యాల టూటౌన్
డి.రమేష్ రెడ్డి	వీఆర్, నంద్యాల	చాగలమర్రి
పి.తిరుపాలు	నందివర్గం	బ్రాహ్మణకొట్కూరు
ఎం.విష్ణు నారాయణ	వీఆర్, నంద్యాల	వెలుగోడు
జి.శరత్ కుమార్ రెడ్డి	వీఆర్,నంద్యాల	ముచ్చుమర్రి
ఎస్.రామమోహన్ రెడ్డి	వెలుగోడు	మహానంది
బి.దుగ్గి రెడ్డి	కసాపురం	బనగానపల్లె
పి.మల్లికార్జున రెడ్డి	ముదివేలు	కోవెలకుంట్ల
ఆర్.సురేష్	మైలవరం	వీఆర్, నంద్యాల
ఈ.జయప్ప	విజయపురం	వీఆర్,నంద్యాల
పి.వెంకటేశ్	పీసీఆర్	దొర్నిపాడు

ఎస్పీ కార్యాలయంలో పతాకావిష్కరణ

నంద్యాల క్రైం, ఆగస్టు 15 : నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశ గౌరవ ప్రతిష్టలు పెంపొందించేలా ప్రతి ఒక్కరూ నడచుకోవాలని ఆయన కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్పెషల్ బ్రాంచ్ అధికారులు, వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు



ఎన్.రామలక్ష్మి ఆర్‌డీఓ,పత్తికొండ

కర్నూలు కలెక్టరేట్/ కర్నూలు న్యూసిటీ/ నంద్యాల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం సేవా పురస్కారాల ప్రదానోత్సవం పండుగలా సాగింది. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరును కనబరచిన వారికి పురస్కారాలు అందజేయడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈసారి పురస్కారాలకు వందల సంఖ్యలో ఎంపిక చేశారు. కర్నూలులో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి టీజీ భరత్, నంద్యాల జిల్లాలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిలు ఉత్తమ అధికారులకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఆ ఫొటోలే ఇవి..



ఏ పద్మజ, డీఆర్వో, నంద్యాల

కర్నూలు జిల్లా...



కే.మధుసూదన్‌రావు డీఆర్‌ఓ | ఎం.శేషిరెడ్డి ఆర్‌డీఓ, కర్నూలు | టి. చిరంజీవి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ | రమణ సెట్విూరు, సీఈఓ | టి. హిమప్రభాకర్‌రాజు సీపీఓ | జే. రంగలక్ష్మీదేవి డీడీ, సోషల్ వెల్ఫేర్ | కే. శ్యాముల్ డీఈఓ | ఎస్.రామాంజనేయులు డీసీఓ

డి. పర్మిల సివిల్‌సప్లై డీఎం | డా.ఎల్. భాస్కర్ డీఎంఅండ్‌హెచ్‌ఓ | సునీల్ కన్నా డీఎంఓ | పి. నాగరాజునాయుడు డీపీఓ | కే. శ్రీధర్ డీటీసీ | పి. విజయ డీటీఓ | పి. అనుపమ డీపీఎం | పి.ఎన్. వరలక్ష్మి డీఏఓ

డా.శ్రీనివాసులు జేడీ, పశుసంవర్థక శాఖ | డి.ఉమాదేవి ఏపీఎంఐపీ, | సలీంబాష పీడీ, డీఆర్‌డీఏ | అమర్‌నాథరెడ్డి పీడీ, డ్వామా | పి. శ్రీనివాసులు ఆర్‌ఎం.ఏపీఎస్‌ఆర్టీసీ | ఎం. ఉమాపతి ఎస్‌ఈ. విద్యుత్‌శాఖ | రాజశేఖర్ ఎస్‌ఈ. టిడ్కో | కే.రామ మురళీమోహన్ కలెక్టరేట్

వి. గిరికుమార్‌రెడ్డి డిటీ | ఎం. శ్రీధర్ సీఐ | మన్సూరుద్దీన్ సీఐ | వి. శ్రీనివాసులు సీఐ సైబర్‌సెల్ | షాజహాన్‌బాబు ఎస్‌ఐ | రంగారావు కానిస్టేబుల్ | వినోద్‌కుమార్ నాయక్ సెబ్, ఏఈఎస్ | రాజేంద్రప్రసాద్ సెబ్, సీఐ

పివి. రామలింగేశ్వర్ కేఎంసీ, కమిషనర్ | షాకీర్ హుస్సేన్ ఎంఈ.కేఎంసీ | జనార్దన్ ఏఈ, కేఎంసీ | రవిప్రకాష్ ఎంఏఓ | కాశన్న అగ్రికల్చర్ | తిమ్మమ్మ డీఎల్‌పీఓ | నూర్జహాన్ డీఎల్‌పీఓ | పరిమళ సివిల్ సప్లై

జితేంద్ర జడ్పీ | మహ్మద్ హక్ జడ్పీ | వీరేంద్రకుమార్ జడ్పీ | చంద్రశేఖర్‌రెడ్డి ఏఓ,కల్లూరు | కర్రెన్న డీఈ, ఎస్‌ఎస్‌ఏ | షేక్ రఫీ ఎస్‌ఎస్‌ఏ | గాయత్రి సేల్స్‌టాక్స్ | రాంసింగ్‌నాయక్ డీఎల్‌డీఓ

సైరాబాను డీఎల్‌డీఓ | పార్థసారథి డీఎల్‌డీఓ | ఎం. రాంప్రసాద్ కార్మిక శాఖ | వేణుగోపాల్ మైనార్టీ శాఖ | డా.పి.ఉమ డీపీఎంఓ | డా.కే.మాధవి శ్యామల ప్రొఫెసర్ | మంజులాదేవి స్టాఫ్‌నర్సు | టి.సుప్రజ హెచ్‌డబ్ల్యూఓ

నంద్యాల జిల్లా...



విమల్లికార్జునరెడ్డి, ఆర్డీవో, నంద్యాల | ఎం దాసు, ఆర్డీవో, ఆత్మకూరు | వి మహేశ్వరరెడ్డి, ఆర్డీవో, డోన్ | సుధారాణి, బీజీ రైల్వేస్ | ఎస్ బషీరున్నీసా బేగం, జిల్లా జనరల్ అండ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ | జె మల్లికార్జునయ్య, డీపీఆర్వో, నంద్యాల | ఎస్ రజియా సుల్తానా, డీపీటీవో. | పీవీ ప్రతాప్‌రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్.

ఏవీ శ్రీధర్‌రెడ్డి, ఎస్‌ఈ, ఆర్అండ్‌బీ | వీ రామచంద్ర, జిల్లా మైనింగ్ అండ్ జియాలజీ అధికారి. | ఎం లక్ష్మీదేవి, జిల్లా ట్రెజరీ అండ్ అకౌంట్స్ అధికారి | వీ రాజు, డీఎం, సివిల్ సప్లైస్ | జె వేణుగోపాల్, జిల్లా ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ అధికారి | జి శివారెడ్డి, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి | ఎస్ మురళీకల్యాణి, డీఎల్‌డీవో | డా ప్రతాప్‌రావు, సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నంద్యాల.

కే సుధాకర్‌రెడ్డి, డీఈవో, నంద్యాల | యూ నాగరాజు, జిల్లా ఉద్యానశాఖ అధికారి | మంజులవాణి, డీపీవో, నంద్యాల | ఆర్ రామచంద్రారెడ్డి, పీడీ, డ్వామా | ఎం వెంకటసుబ్బయ్య, జిల్లా కో ఆపరేటివ్ అధికారి. | ఈవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఈవో, జిల్లా పరిషత్ | డా జయరాం, కమిషనర్, డోన్ మునిసిపాలిటీ. | ఎం సతీశ్ కుమార్ , సీసీ, కలెక్టర్.

పీ మౌలాలి, దఫేదార్, కలెక్టర్ | పి మహమ్మద్ రఫీ, గన్‌మ్యాన్, కలెక్టర్ | టీ హేమంత్‌కుమార్, సీసీ, జాయింట్ కలెక్టర్ | రాజారావు, డ్రైవర్, జాయింట్ కలెక్టర్ | కే మాధవిరెడ్డి, సీసీ, డీఆర్‌ఓ | బి సురేఖ, డీటీ, ఏ సెక్షన్, కలెక్టరేట్ | బి మంజులారెడ్డి, డీటీ, ఎలక్షన్ సెల్

ఉషారాణి, ఏవో, ఐఏఎల్ ల్యాబ్, సివిల్ సప్లైస్ | కేవీఎల్ ప్రసాదరావు, డీఎస్‌వో, సివిల్ సప్లైస్ | కే సుజాతమ్మ, సీనియర్ ఇన్‌స్పెక్టర్, జిల్లా కో ఆపరేటివ్ కార్యాలయం | డి రసూల్, మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డోన్ | టి వినోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్, డీఎంహెచ్‌వో, నంద్యాల | డి బుజ్జమ్మ, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, డోన్. | డా శైలజ, సివిల్ సర్జన్, ఏరియా ఆసుపత్రి, బనగానపల్లె | డా కే తిరుపతి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు, సీహెచ్‌సీ, వెలుగోడు.

బి శేఖర్ అంబాపురం, ఎఫ్ఏ, ఎంపీడీవో, బేతంచర్ల | బి ఉషారాణి, సీవోఅండ్‌ఏఏ, ఎంపీడీవో, మిడుతూరు | కే శ్రీనివాసులు, లీడింగ్ ఫైర్‌మ్యాన్, బనగానపల్లె | టి వెంకటరమణ, ఫైర్‌మ్యాన్, శ్రీశైలం | జి సుబ్బారావు, డ్రైవర్ ఆపరేటర్, నంద్యాల | షేక్ ఖాసీంవలి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డివిజన్-2, నంద్యాల | ఈ శివ శంకర్, ఫారెస్టు సెక్షన్ అధికారి, ప్యాపిలి సెక్షన్. | ఖాష్మం మహేశ్, ఫారెస్టు బీట్ అధికారి, పాణ్యం రేంజ్

డా ఎం మదన్‌మోహన్, ప్రొఫెసర్, జీజీహెచ్, నంద్యాల. | డా ఎన్ మల్లికార్జున, అసోసియేట్ ప్రొఫెసర్, జీజీహెచ్, నంద్యాల | డా పి మహేంద్రకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, జీజీహెచ్, నంద్యాల. | డా యూ మంజునాథ్, చీఫ్ బయోకెమిస్ట్, జీజీహెచ్, నంద్యాల | ఎం బాలకృష్ణుడు, డివిజనల్ పంచాయతీ అధికారి, డోన్ | జీఎస్ఏ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్, డీజీపీవో, నంద్యాల | కే సరళ కుమారి, ఎనలిస్టు, జిల్లా భూగర్భ నీటి శాఖ, నంద్యాల | వై శేషరావు, సీనియర్ అసిస్టెంట్, జిల్లా భూగర్భ నీటి శాఖ, నంద్యాల

కూలీల ఆటోను ఢీకొన్న కంటైనర్

- కర్నూలు వాసులు ఇద్దరు దుర్మరణం
- 15మందికి గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం
- తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లాలో ఘటన



బోల్తా పడిన ఆటో

అలంపూర్ చౌరస్తా, ఆగస్టు 15: తెలంగాణ రాష్ట్రం జోగుళాంబ గద్వాలలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలుకు చెందిన ఇద్దరు దుర్మరణం కాగా, 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ శ్రీనివాస్ నాయక్ తెలిపిన మేరకు వివరాలు ఇలా... కర్నూలు జిల్లా పేపర్ మిల్లు తాండ్రపాడు గ్రామానికి చెందిన 17 మంది మహిళా కూలీలు గురువారం ఉదయం అదే గ్రామానికి చెందిన ఆటోలో ఉండవెల్లి మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలోని వ్యవసాయ పొలానికి కూలీ పనులకు బయలు దేరారు. 44వ జాతీయ రహదారిపై వరసిద్ధివినాయక పత్తి మిల్లు సమీపంలో వీరు ప్రయాణిస్తున్న ఆటోను రాజస్థాన్‌కు చెందిన కంటైనర్ లారీ ఐరన్‌లోడ్‌తో హైదరాబాద్ వైపు వెళ్తూ వెనుకనుంచి ఢీకొట్టడంతో బోల్తాపడింది. ఆటోలో డ్రైవర్ పక్కన కూర్చున్న లక్ష్మీదేవి (56) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న హైవే, 108 సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ నరసింహులు, రమాదేవి, అనిత, ప్రియాంక, నందిని, రాధలతో పాటు మరో 11 మందిని కర్నూలు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రమాదేవి(40) మృతి చెందింది. మరో ముగ్గురు ప్రియాంక, నరసింహులు, అనిత పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడని, అతడిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

జిల్లా కోర్టు కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

కర్నూలు లీగల్‌ఆగస్టు 15: జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయాధికారులు జి.ప్రతిభాదేవి, జి.భూపాల్ రెడ్డి, పి.పాండురంగారెడ్డి, ఉప న్యాయాధికారులు టి.మల్లీశ్వరి, దివాకర్, డీఎల్‌వీ శేషాద్రి, జూనియర్ సివిల్ న్యాయాధికారులు టి.జ్యోష్న దేవి, ఎం.సరోజనమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు పాలూరి రవిగువేరా తదితరులు పాల్గొన్నారు.





జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది, ● రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి

లోకాయుక్త కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లోకాయుక్త కార్యాలయ ఆవరణలో రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించా రు. ఈ కార్యక్రమంలో ఉప లోకాయుక్త పి.రజిని సిబ్బంది పాల్గొన్నారు.

త్రీటౌన్ సీఐకి ఇండియన్ పోలీస్ మెడల్



సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్న త్రీటౌన్ సీఐ మురళీధర్ రెడ్డి

కర్నూలు, ఆగస్టు 15: కర్నూలు త్రీటౌన్ సీఐ మురళీధర్ రెడ్డి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు అందుకున్నారు. 2023 ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం త్రీటౌన్ సీఐ మురళీధర్ రెడ్డికి ఈ అవార్డు ప్రకటించింది. ఈ ఏడాది స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈయనకు ఇప్పటికే 125 గుడ్ సర్వీస్ ఎంట్రీ అవార్డులు, ఏడు క్యాష్ రివార్డులు, 5 ప్రశంసాపత్రాలు, పోలీసు సేవా పథకం, డీజీపీ కమాండేషన్ అవార్డులు లభించాయి. బెస్ట్ ఇండోర్ పర్ఫార్మెన్స్ హోం మినిస్టర్ ట్రోఫీ, బెస్ట్ పర్ఫార్మెన్స్ డీజీపీ, ఐజీపీ ట్రోఫీ, ఏపీ పోలీసు అకాడమి ఆల్ రౌండు బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు కింద చీఫ్ మినిస్టర్ పిస్టల్ ఫర్ ఆల్ రౌండు కింద అవార్డులు వరించాయి. గత ఏడాది అవినాశ్ రెడ్డి అరెస్టు సందర్భంలో కూడా వైసీపీ నాయకులకు ఆయన గట్టిగానే సమాధానం ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

కర్నూలు రూరల్, ఆగస్టు 15: నగర శివారులోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యాలయ ఆవరణంలో బ్రాంచ్ మేనేజర్ ఎ.లక్ష్మణ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య వేడుకల ప్రత్యేకత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జ్ చల్లా నవీన్‌కుమార్ నాయుడు, బ్యూరో ఇన్‌చార్జ్ గోరంట్ల కొండప్ప, సర్క్యులేషన్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న ఇతర విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయ సిబ్బంది

జెండాకు వందనం

- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- జెండా ఎగురవేసిన ప్రముఖులు
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు


పాణ్యంలో..


నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన నాయకులు


గడివేముల: ఆదర్శ పాఠశాలలో పావురాలను ఎగురవేస్తున్న టీడీపీ నాయకులు తదితరులు


నందికొట్కూరు మార్కెట్ యార్డులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నంద్యాల (నూనెపల్లె), ఆగస్టు 15: నంద్యాల పట్టణంలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. టీడీపీ జిల్లా కార్యాలయ ఆవరణలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మంత్రి ఫరూక్ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్‌లు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా విద్యార్థి, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

పాణ్యం: మండలంలో తహసీల్దారు నరేంద్రనాథ రెడ్డి, ఎస్‌ఐ అశోక్, ఎంపీడీవో దస్తగిరి, ఎంఈవో కోటయ్య, ఏపీఎం ప్రసాద్ వారి కార్యాలయాల వద్ద, సీహెచ్‌సీ వద్ద డాక్టర్ ముని స్వామి జెండా ఎగురవేశారు. పాణ్యం గ్రామ పంచాయతీ కార్యాలయం పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను, విశ్రాంత సిపాయిలను పంచాయతీ కార్యదర్శి ఆనందరావు ఆధ్వర్యంలో సత్కరించారు. సర్పంచ్ పల్లవి, ఉపసర్పంచ్ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ ఉశేన్‌బీ, ఈవోఆర్డీ సులోచన, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గడివేముల: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీవీఎన్ విద్యాసాగర్, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ బీటీ వెంకటసుబ్బయ్య, ఆదర్శ పాఠశాలలో టీడీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఆదర్శ పాఠశాలలో పావురాళ్లను పైకి ఎగురవేశారు. గడివేముల మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, డిప్యూటీ తహసీల్దార్ గురునాథం, ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గోస్పాడు: గోస్పాడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పరదేశి ప్రమీల జెండా ఆవిష్కరించారు. తేళ్లపురి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాటంరెడ్డి సుదామణి, తహసీల్దారు కార్యాలయంలో తహశీల్దారు షేక్ మొహిద్దీన్ జెండా ఎగురవేశారు.

ఆత్మకూరు: ఆత్మకూరులోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి, జెట్టి వేణుగోపాల్, కలీముల్లా, అబ్దులాపురం బాషా, రాష్ట్ర హజ్ కమిటీ మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్ కార్యాలయం వద్ద మోమిన్ అహ్మద్‌హుసేన్, బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గం కన్వీనర్ మోమిన్ షబాన, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారూఫ్ ఆసియా, న్యాయస్థానంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. అలాగే ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎం.దాసు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఆర్.రామాంజి నాయక్, అటవీ డివిజనల్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ వి.సాయిబాబా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రత్నరాధిక, పోలీసు స్టేషన్‌లో సీఐ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీ అంజనేయులు, ఎమ్మార్సీలో ఎంఈవో సురేష్, ఆర్టీసీ డిపోలో మేనేజర్ మహేంద్రుడు, సెబ్ కార్యాలయంలో సెబ్ సీఐ మారుతీకుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జిష్ణు నాగవిజయ్, అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ భీముడునాయక్ ఆధ్వర్యంలో పతాకాన్ని ఆవిష్కరించారు. బంగారు దుకాణాల అసోషియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎంఏ రషీద్, ఆర్టీసీ బస్టాండ్ ఎదుట సీఐటీయూ, ఆటో స్టాండ్ వద్ద ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.


ఆత్మకూరు: జెండా ఎగురవేస్తున్న డీఎస్పీ రామాంజి నాయక్

ఆత్మకూరురూరల్: వెంకటాపురం గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో సర్పంచ్ మహానంది గంగాదేవి ఆధ్వర్యంలో, బైర్లూటి పీహెచ్‌సీలో వైద్యాధికారులు పవన్‌కుమార్, గోపాల్ ఆధ్వర్యంలో, మండలంలోని బైర్లూటి గిరిజన ఆశ్రమ బాలికల ఆశ్రమ పాఠశాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మోమిన్‌షబానా, ప్రిన్సిపాల్ రేఖామణి ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

వెలుగోడు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎమ్మార్సీ భవన్‌లో ఎంఈవో బ్రహ్మం నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లాలం రమేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ భూపాలుడు, వెలుగు కార్యాల యంలో ఏపీఎం సుగుణపాల్, వెలుగోడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ జయపాల్, టీడీపీ కార్యాలయంలో అన్నారపు శేషిరెడ్డి జెండాను ఎగుర వేశారు.

మహానంది: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి, తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు, మహానంది దేవస్థానం కాలనీలో ఏఈవో మధు, గోపవరం సచివాలయంలో సర్పంచ్ సుదర్శనం, పంచాయతీ కార్యదర్శి కలువ భాస్కర్, మహానందిలోని ఎస్టీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో టీడీపీ నాయకులు సూరే శ్రీనివాసులు, గంగిశెట్టి మల్లికార్జునరావు, తిమ్మాపురంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారి భగవాన్‌దాస్, ఎంపీహెచ్‌ఈవో ఉసేన్‌రెడ్డి, యి.బొల్ల వరంలో టీడీపీ నాయకుడు కిలార్ వెంకటేశ్వర్లు పతాకావిష్కరణ చేశారు

బండిఆత్మకూరు: తహసీల్దార్ ఆల్‌ఫ్రెడ్, మోడల్ స్కూల్ ఎస్‌ఎంసీ చైర్మన్ రమేష్‌యాదవ్, ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, సహకార సంఘం సీఈవో గోపాల్ జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, ఎండీవో వాసుదేవ గుప్తా, ఏపీవో వసుధ, ఏవో హనీఫ్‌ఖాన్ మొక్కలు నాటారు.

నందికొట్కూరు: పంద్రాగస్టు వేడుకలు అంటే ప్రతి ఒక్కరికి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. నందికొట్కూరు పట్టణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పట్టణంలోని మార్కెట్ యార్డులోనూ, తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, ఎమ్మెల్యే కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాలయం, ఎక్సైజ్ శాఖ, హెచ్‌ఎన్.ఎస్.ఎస్. కార్యాలయం, పోలీస్‌స్టేషన్, కోర్టు ఆవరణ, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ యార్డులో జెండాను ఎగురవేయడం చాలా గర్వంగా ఉండడంతో పాటు.. తన జీవితంలో మరిచిపోలేని గౌరవం తనకు దక్కిందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. ఎందరో త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛావాయువులను పీల్చుకుంటున్నామన్నారు. టీడీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, మీనాక్షిదేవి, డా.వనజ, నిమ్మకాయల రాజు పాల్గొన్నారు.

● మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. పట్టణంలోని ఎస్ఎస్ ఆర్ నగర్‌లోని ఎంపీపీ స్కూల్‌లో మాజీ కౌన్సిలర్ టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి ముర్తుజావలి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. అలాగే స్కూల్‌కు మైక్ సెట్ కోసం రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. దారుల్-ఉలుమ్-ఐ-నుల్-హుదా మదరసాలో టీడీపీ సీనియర్ నాయకుడు అల్-హజ్-హాజీ మహబూబ్ సాహెబ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కరస్పాండెంట్ అబ్దుల్ రెహమాన్, వజీర్ బాషా పాల్గొన్నారు.

● స్వాతంత్ర్య సంగ్రామంలో ఎంతో మంది ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనం స్వేచ్ఛా వాయువును పీల్చుతున్నామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి అన్నారు. పట్టణంలోని బైరెడ్డి కాంప్లెక్స్‌లోని టీడీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, అబ్దుల్ సుకూర్, సాహెబ్‌ఖాన్, మురళీధర్‌రెడ్డి, బంగారు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్: నందికొట్కూరు మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్, అగ్రికల్చర్, ఎంఈవో కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురువేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో శోభారాణి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏడీఏ విజయ శేఖర్ పాల్గొన్నారు.

పాములపాడు: పాములపాడులోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్రమ్మ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సురేశ్‌కుమార్, కేజీబీవీలో ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.

పగిడ్యాల: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివరాముడు, ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎంపీడీవో వెంకటరమణ, ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ గంగయ్య జెండాను ఆవిష్కరించారు.

● నెహ్రూనగర్ జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్షల్లో 552 మార్కులు సాధించిన కె.రాఘవికి పాలూరు వెంకటేశ్వర్లు రూ.25 వేలు, కట్టుబడి శ్రీనివాసులునాయుడు రూ.5 వేలు, 550 మార్కులు సాధించిన విజయపాలినికి ఎం.మధుకుమార్ రూ.15 వేలు అందించారు. సర్పంచ్ రాజేశ్వరి పాల్గొన్నారు.

మిడుతూరు: మిడుతూరు తహసీల్దార్ కార్యాలయంలంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ జగన్‌మోహన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సచివాలయంలో సర్పంచ్ జయలక్షమ్మ, వ్యవసాయ కార్యాలయంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. మిడుతూరు జడ్పీ హైస్కూల్‌లో సురబి సబ్రద్రమ్మ మల్లికార్జునశెట్టి జ్ఞాపకార్థం విద్యార్థులకు పెన్నులు, మిఠాయిలు పంచారు.

జూపాడుబంగ్లా: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సువర్ణమ్మ, ఎంపీడీవో నూర్జహాన్, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ లక్ష్మీ నారాయణ, సహకార సొసైటీ వద్ద వెంకటరమణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు.

కొత్తపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీ ల్దార్ ఉమారాణి, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ బాబా ఫక్రుద్దీన్, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ కుసుమలత, ఎంపీడీవో మేరి, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మార్సీ భవన్‌లో ఎంఈవో-2 ఇనయతుల్లా జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే ఎర్రమటం, గోకవరం, కొత్తపల్లి పీహెచ్‌సీ లలో వైద్యాధి కారులు జబీర్, జుబేదా, దీపా నాగవేణి, దుద్యాల పశు వైద్యశాలలో పశువైద్యాధికారి అశోక్‌కుమార్ జెండాను ఎగురవేశారు. వ్యవసాయ కార్యాల యంలో ఏవో మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.


మహనంది: గోపవరంలో..


బండిఆత్మకూరులో..


పగిడ్యాల: నెహ్రూనగర్‌లో..


జూపాడుబంగ్లా: ఆదర్శ పాఠశాలలో..


మిడుతూరులో..


ఆత్మకూరు రూరల్: వెంకటాపురంలో..


కొత్తపల్లిలో..


పాములపాడు కేజీబీవీలో..


నందికొట్కూరు రూరల్: నందికొట్కూరులోని ఎంపీడీవో కార్యాలయం వద్ద..


నంద్యాలలో..


వెలుగోడులో..


నందికొట్కూరులో జెండా ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు


గోస్పాడులో..


ఆత్మకూరు టీడీపీ కార్యాలయంలో..

యువకుడికి తీవ్ర గాయాలు

పాణ్యం, ఆగస్టు 15: పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్తూ ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండలంలోని తమ్మరాజుపల్లె వద్ద గురువారం కారు ఢీకొని తొట్టి అభినయ్ అనే యువకునికి తీవ్ర గాయాలైనట్లు పాణ్యం ఎస్‌ఐ అశోక్ తెలిపారు. తమ్మరాజుపల్లెకు చెందిన అభినయ్‌కు ఈనెల 19వ తేదీన పెళ్లి జరగాల్సి ఉండగా పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. తమ్మరాజుపల్లె యూటర్న్ క్రాసింగ్ వద్ద స్కూటర్‌లో వెళ్తూ రోడ్డు దాటుతుండగా తిరుపతి నుంచి హైదరాబాదుకు వెళ్తున్న కారు అతివేగంగా వెళ్తూ స్కూటర్‌ను ఢీకొనడంతో యువకుడు తీవ్రంగా గాయపడడంతో హుటాహుటిన కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అనుమానాస్పద స్థితిలో ఇద్దరి మృతి

ఆత్మకూరు/నందికొట్కూరు, ఆగస్టు 15: వేర్వేరు చోట్ల అనుమానాస్పద స్థితిలో ఇద్దరు మృతి చెందారు. ఆత్మకూరు పట్టణ శివార్లలోని అగ్నిమాపక కేంద్రం పక్కనే ఉన్న మంచినీళ్ల బావిలో గురువారం షేక్ వాహిద్‌బాషా (17) అనే యువకుడి మృతదేహం అనుమానాస్పద స్థితిలో లభ్యమైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు పట్టణంలోని కొత్తపేటకు చెందిన షేక్ అజ్మతుల్లా గౌండ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇతని కుమారుడు షేక్ వాహిద్‌బాషా ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నారు. అయితే మూడు రోజులుగా యువకుడు వాహిద్‌బాషా ఆచూకీ లేకపోవడంతో అతని కుటుంబ సభ్యులు బుధవారం ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే గురువారం మధ్యాహ్నం అగ్నిమాపక కేంద్రం పక్కనే పట్టణానికి తాగునీటిని అందించే బావిలో వాహిద్‌బాషా మృతదేహం లభ్యమైంది. పోలీసులకు సమాచారం వెళ్లడంతో ఎస్సై వెంకటనారాయణరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈఘటనపై పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. యువకుడి మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలావుంటే పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే బావిలో మృతదేహం లభ్యం కావడంతో బావిలోని నీటిని మున్సిపల్ అధికారులు మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తుండటం గమనార్హం.

● నందికొట్కూరులోని సంగయ్య పేటకు చెందిన సూర్యనారాయణ(49) అనుమాదాస్పద స్థితిలో మృతిచెందారు. కుటుంబ సభ్యులు, ఎస్‌ఐ సురేష్‌బాబు తెలిపిన వివరాలివీ.. సూర్యనారాయణ భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మూడేళ్ల క్రితం భార్యాభర్తలు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే సూర్యనారాయణ మద్యానికి బానిసైనట్లు తెలిపారు. అయితే గురువారం పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో ఉన్న వెంచర్‌లో ఆయన మృతదేహంగా కనిపించింది. సూర్యనారాయణ సోదరుడు జయప్రకాష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

జాతీయ జెండాకు అవమానం

నందికొట్కూరు రూరల్, ఆగస్టు 15: నందికొట్కూరు తహసీల్దార్ కార్యాలయం ముందు జాతీయ జెండావిష్కరణ కాకమునుపే అవనతం చేసి మరలా జెండావిష్కరణ చేశారు. గురువారం నందికొట్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేయడానికి ఉదయం రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐలు, వీఆర్వోలు, పోలీసుల గౌరవ వందనంతో జాతీయ జెండాను ఎగుర వేసేందుకు జెండాకు కట్టిన తాడును లాగగా మొరాయించింది. చివరికి ఏమీ చేయలేక పైకి కట్టిన జాతీయ జెండాను వెంటనే కిందికి దించి మళ్లీ కష్టపడి జాతీయ జెండాను కట్టి ఎగురవేశారు. అయితే ఆ తర్వాత తహసీల్దార్ అధికారులపై మండిపడ్డాడు జాతీయ జెండాను కట్టడానికి రాకుంటే ఎలా? అని ప్రశ్నించారు. ఆర్‌ఐలు, వీఆర్వోలు, పోలీసులు అంతమంది ఉండి కూడా జాతీయ జెండాను కట్టి వెంటనే మళ్లీ కిందకు దించి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జాతీయ జెండా పట్ల ఇంతటి నిర్లక్ష్యం ఏమిటని పలువురు చర్చించుకున్నారు.

ఎస్‌ఐని కలిసిన టీడీపీ నాయకులు

పాములపాడు, ఆగస్టు 15: పాములపాడు పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ సురేశ్ కుమార్‌ను మండల టీడీపీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. బదలీలో భాగంగా పాములపాడు ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టడంతో మర్యాద పూర్వకంగా కలసి పరిచయం చేసుకున్నారు. పూలదండలు, శాలువాలు కప్పి సన్మానించి పండ్లు, స్వీట్లు అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు మండల కన్వీనర్ రవీంద్రరెడ్డి, మాజీ కన్వీనర్ చెల్లె హరానధరెడ్డి, రామలింగేశ్వరరెడ్డి, పూసల కృష్ణ, సురేశ్, కరిముల్లా, లింగేష్‌గౌడ్, ఎర్రగూడూరు గ్రామ టీడీపీ సర్పంచ్ మంగమ్మ బాయి, ఎంపిటిసి దర్గమ్మబాయి, తుమ్మలూరు సర్పంచ్ వనమాల ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి మధు నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

పాణ్యం, ఆగస్టు 15: స్థానిక వైన్ షాపు వద్ద జరిగిన చిన్న వివాదం పెద్దవివాదంగా మారి దాడి ఘటన చోటుచేసుకుంది. ఈనెల 13 వతేదీన గోరుకల్లుకు చెందిన బిల్లి శ్రీనివాసరావు అనే యువకుడు పాణ్యం వైన్ షాపు వద్దకు మద్యం కోసం వెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. అక్కడే ఉన్న కొందరు యువకులతో చిన్న వివాదం చోటు చేసుకోవడంతో ఏడు మంది యువకులు శ్రీనివాసరావును తీవ్రంగా కొట్టడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. దీంతో యువకున్ని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గురువారం గోరుకల్లు గ్రామస్తులు పోలీసు స్టేషన్‌కు చేరుకొని కేసు నమోదు చేయాలని ఎస్‌ఐ అశోక్‌ను కోరారు. దీనిపై ఎస్‌ఐ మాట్లాడుతూ శుక్రవారం నిందితులను గుర్తించి కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఆసుపత్రిలో పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న ఈవో, సర్పంచ్

వెలుగోడు, ఆగస్టు 15: వెలుగోడు పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల సరోజమ్మ మృతి చెందారు. ఈ మేరకు గురువారం ఆమె కుమార్తె పద్మావతికి గ్రామ పంచాయతి పార్ట్‌టైం ఉద్యోగులు, సర్పంచ్ జయపాల్, ఈవో హరిలీల అందరూ కలిసి తమ వంతుగా రూ.50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు రామాజంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ బాలు, వైస్ ఎంపీపీ చికెన్‌బాబు, ఎంపీటీసీ రాజేష్ కార్మికులు పాల్గొన్నారు.

గండ్లేరు రిజర్వాయర్ సామర్థ్యం పెంచాలి

సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే అఖిలప్రియ వినతి



చంద్రబాబుకు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ, ఆగస్టు 15: ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రైతులకు కల్పతరువుగా ఉన్న గండ్లేరు రిజర్వాయరు సామర్థ్యాన్ని పెంచాలని ఎమ్మెల్యే అఖిలప్రియ సీఎం చంద్రబాబు నాయుడును కోరారు. విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసి ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సమస్యలను వినతి పత్రం ద్వారా తెలిపారు. గండ్లేరు రిజర్వాయరు సామర్థ్యాన్ని 0.3 నుంచి 0.8కి పెంచాల ని కోరారు. సామర్థ్యాన్ని పెంచడం వల్ల నియోజకవర్గంలో సాగు, తాగు నీటి సమస్య ఉండదని చెప్పారు. అలాగే ఆళ్లగడ్డ నవోదయ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై స్పందించిన సీఎం త్వరలో వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

జాతీయ జెండాకు అవమానం

తలకిందులుగా పతాకాన్ని కట్టిన ఉపాధ్యాయులు



ప్యాపిలి, ఆగస్టు 15: మండలంలోని గోపాలనగరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ పతాన్ని ఉపాధ్యాయులు తలకిందులుగా కట్టి ఆవిష్కరించారు. జెండా కట్టిన తీరును చూసిన గ్రామస్థులు ముక్కున వేలేసుకున్నారు.

అమరావతి పరేడ్‌లో పేరుసోముల విద్యార్థి



పరేడ్ మైదానంలో ఎన్‌సీసీ కమాండోల వద్ద కార్తీక్

సంజామల, ఆగస్టు 15: 78వ స్వాతంత్ర్య దినోత్సవంగా అమరావతి పరేడ్‌లో జరిగిన ఎన్‌సీసీ కవాతులో పేరుసోముల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి పురస్కారం అందుకున్నాడు. నంద్యాల ఎన్‌సీసీ కమాండో ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు గౌరవ వందనం సమర్పించేందుకు ఎన్‌సీసీ బృందం వెళ్లింది. పేరుసోమల గ్రామానికి చెందిన చింతమాను చిన్న పెద్దన్న చింతమాను నాగరాజమ్మ దంపతుల కుమారుడు కార్తీక్ నంద్యాల రామకృష్ణ డిగ్రీ కాలేజ్‌లో బి.ఎస్.సి కంప్యూటర్స్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. నంద్యాల కమాండో పిలుపు మేరకు పరేడ్ మైదానంలో కవాతు నిర్వహించి ప్రతిభ కనబరచడంతో కప్పుతో విద్యార్థిని సత్కరించారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విజయవాడ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ రమాశ్రీ



కొత్తకోట గ్రామ సమీపంలో ప్రాజెక్టు పనులకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న విజయవాడ ట్రాన్స్‌పోర్టు కమిషనర్

డోన్(రూరల్), ఆగస్టు 15: పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విజయవాడ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ రమాశ్రీ సంబంధిత కాంట్రాక్టరును ఆదేశించారు. డోన్ మండలం కొత్తకోట గ్రామ సమీపంలో ఐడీటీఆర్ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్) పనుల పురోగతిని గురువారం సాయంత్రం ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న అధికారులకు పలు సూచనలు చేశారు. ఇప్పటి వరకు జరిగిన పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టరును ఆమె ఆదేశించారు. కమిషనర్ వెంట డీటీవో శివారెడ్డి, డోన్ ఆర్టీవో క్రాంతి కుమార్, ఆర్‌అండ్‌బీ డీఈ ప్రసాద్ రెడ్డి, జేఈ శ్రీకాంత్, కర్నూలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీధర్, కర్నూలు ఆర్టీవో రమేష్ ఉన్నారు.

ఆలయాల్లో శ్రావణ శోభ

కొలిమిగుండ్ల, ఆగస్టు 15: హిందువులకు అత్యంత పవిత్రమైన శ్రావణ మాసంతో ప్రముఖ ఆలయాలకు శ్రావణ శోభ సంతరించుకుంది. మహా విష్ణువు జన్మ నక్షత్రం శ్రవణం. ఆ పేరుతో వచ్చే మాసం కావడంతో మహాలక్ష్మికి ఎంతో ఇష్టమైన మాసం. ఈ మాసంలో లక్ష్మీదేవిని పూజిస్తే సిరి సంపదలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని మహిళలకు అపార నమ్మకం. నేడు హిందూ ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

వైభవంగా శ్రావణమాస పూజలు

చాగలమర్రి, ఆగస్టు 15: చాగలమర్రి గ్రామంలోని కోదండరామ, పట్టాభిరామ, సాయిబాబా ఆలయాల్లో గురువారం శ్రావణమాస పూజలు వేద పండితుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సాయినాథుడికి జల, క్షీరాభిషేకాలు, ప్రత్యేక హారతులు, సాయి వ్రతం చేశారు. పల్లకిలో సాయి చిత్రపటాలను కొలువుదీర్చి పల్లకీ ఉత్సవం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రుద్రవరం ఎస్‌ఐగా వరప్రసాద్

రుద్రవరం, ఆగస్టు 15: రుద్రవరం ఎస్‌ఐగా వరప్రసాద్‌ను ఉన్నతాధికారులు నియమించారు. గడివేముల పోలీసుస్టేషన్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న నిరంజన్‌రెడ్డి బదిలీపై వెళ్లారు. వరప్రసాద్ ఒకటి రెండురోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు పోలీసులు తెలిపారు.

'క్రీడలతో మానసిక ఉల్లాసం'

చాగలమర్రి, ఆగస్టు 15: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని స్వర్ణకారుల సంఘ అధ్యక్షుడు అమీర్‌బాషా, కార్యదర్శి గౌస్ మోహిద్దీన్ తెలిపారు. గురువారం చాగలమర్రి చిన్నమకానం వీధిలోని స్వర్ణకారుల సంఘం కార్యాలయం వద్ద వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెమోంటో, నగదును అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సాయం

డోన్, ఆగస్టు 15: బేతంచెర్ల మండలంలోని సీతారాంపురం గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వెంకటేశ్వరమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.2 లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.

రక్తదానం ప్రాణ దానంతో సమానం

బనగానపల్లె, ఆగస్టు 15: ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పారిశ్రామికవేత్త యాగంటిరెడ్డి, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు టంగుటూరి శీనయ్య, లాయర్ నాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు.






డోన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ధర్మవరం సుబ్బారెడ్డి, చాగలమర్రిలో.. బనగానపల్లెలో..

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

బేతంచెర్ల, ఆగస్టు 15: మండలంలోని వివిధ గ్రామాల్లో, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీ ల్దార్ ప్రకాష్‌బాబు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ చలంరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డా. సాగరిక, విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఏడీ మధుసూదన్ రెడ్డి, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కరీం, పశువైద్య ఆసుపత్రిలో ఏడీ వసంతలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవాలి: ఎమ్మెల్యే కోట్ల

డోన్: విద్యార్థులు బాల్యం నుంచే ఓ లక్ష్యాన్ని పెట్టుకొని చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కోట్ల పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పాతబస్టాండులోని గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే నివాళులర్పించి వివిధ వేషధారణలో ఉన్న విద్యార్థులను అభినందించారు.

అన్ని వర్గాలకు ఫలాలు అందాలి: ధర్మవరం సుబ్బారెడ్డి

అన్ని వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు అందాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంఎస్‌ఆర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

డోన్(రూరల్): డోన్ సబ్ కోర్టు ఎదురుగా సీనియర్ సివిల్ జడ్జి తంగమణి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఇంతియాజ్ బాషా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి, మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారులు ప్రభాకర్, నరసప్ప, పశువైద్యశాల ఆవరణలో పశువైద్యశాల డైరెక్టర్ డా. నాగరాజు, ఆర్టీవో కార్యాలయంలో ఆర్టీవో క్రాంతికుమార్, అటవీ శాఖ కార్యాలయం వద్ద ఫారేస్ట్ రేంజర్ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ప్యాపిలి: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆయా కార్యక్రమాల్లో సీఐ వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో ఫజల్‌రహిమాన్, తహసీల్దారు భారతి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయంలో సీఐ హనుమంత నాయక్, మేజరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ మెట్ల సరళ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజయ్య, తహసీల్దారు కార్యాలయంలో పవన్‌కుమార్‌రెడ్డి, సెబ్ కార్యాలయంలో సీఐ వర్ధనాదేవి, ఎంఈవో కార్యాలయంలో హెచ్‌ఎం వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రమాదేవిలు జాతీయ జెండా ఎగరవేశారు. అలాగే వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ విద్యా సంస్థల ప్రాంగణాల్లో కూడా జెండా ఎగరేశారు.

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, మున్సిపాలిటీలో కమిషనర్ రమేష్‌బాబు, పట్టణ సీఐ కార్యాలయంలో సీఐ చిరంజీవి, వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడీఏ రామ్మోహనరెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ షర్ఫుద్దీన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శివరామయ్య జెండాను ఆవిష్కరించారు. అలాగే ఆర్టీసీ డిపోలో డీఎం రాజశేఖరరెడ్డి, రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ కంబగిరి రాముడు, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఐపీవో అహమ్మద్ హుసేన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్‌ఖాన్ పతాకాన్ని ఎగుర వేశారు.

దొర్నిపాడు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్ర, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ సురేష్ జెండా ఎగురవేశారు. దొర్నిపాడు సొసైటీ కార్యాలయంలో సీఈవో సిద్ధి హర్షవర్ధన్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుడు డాక్టర్ నాగేంద్ర జెండాను ఆవిష్కరించారు.

చాగలమర్రి: తహసీల్దార్ కార్యాలయంలో సర్వే డీటీ శ్రీనివాసరెడ్డి, పోలీసు స్టేషన్‌లో, గ్రామ చావిడిలో ఎస్‌ఐ రమణయ్య, టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, పశువైద్య కేంద్రంలో ఏడీ వరప్రసాద్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యురాలు డాక్టర్ అంజలి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీసీ సంఘం కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో వద్ద ఎంపీపీ వీరభద్రుడు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తులశమ్మ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం నాగమ్మ జెండాను ఎగురవేశారు.

రుద్రవరం: తహసీలార్ కార్యాలయంలో మల్లికార్జున, ఎంపీడీవో కార్యాలయంలో మధుసూదన్ రెడ్డి, ఫారెస్టు కార్యాలయంలో సబ్ డీఎఫ్‌వో శ్రీనివాస రెడ్డి రేంజర్ శ్రీపతినాయుడు, నరసాపురం, రుద్రవరం పీహెచ్‌సీల్లో వైద్యాధికారులు శివమోహన్, జ్యోతి, బాబు జెండాను ఆవిష్కరించారు.

శిరివెళ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులు, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పడిగెపాడులో టీడీపీ నాయకుడు కూడాల నారాయణరెడ్డి జెండాను ఎగురవేశారు.

- మాయలూరు గ్రామ ఉన్నత పాఠశాలలో గతేడాది పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు దాతలు నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

బనగానపల్లె: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మంజునాథరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మానసవీణ, ఎంపీడీవో నాగరాజు, పాతపాడులో సర్పంచ్ మహేశ్వర రెడ్డి, మిట్టపల్లెలో సర్పంచ్ తులసిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. నందవరం గ్రామ సచివాలయంలో జరిగిన వేడుకల్లో టీడీపీ మండల అధ్యక్షుడు పీపీ కుమార్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, మహేశ్వరయ్య పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు మూలే రామేశ్వరరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాలీశ్వరరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమేష్‌బాబు, రామ్‌కో సిమెంట్ పరిశ్రమలో అడ్మిన్ ప్రెసిడెంట్ రామరాజు, కస్తూర్బా పాఠశాలలో ఎంఈవో అబ్దుల్‌కలాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే వివిధ గ్రామాల్లో, విద్యాసంస్థల్లో పతాకావిష్కరణ చేశారు.

సంజామల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్ కుమార్, ఎం.ఆర్.సీలో ఎం.ఈ.వో ఈశ్వరయ్య, పోలీసు స్టేషన్‌లో ఏ.ఎస్.ఐ నాగరాజు, సంజామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినోద్ కుమార్, బీసీ హాస్టల్‌లో సంక్షేమ అధికారి మునిరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



శిరివెళ్లలో జెండాకు వందనం చేస్తున్న పోలీసులు



ఉయ్యాలవాడలో..



కొలిమిగుండ్ల టీడీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మూలే రామేశ్వరరెడ్డి



రుద్రవరంలో..



దొర్నిపాడులో..



బేతంచెర్లలో..



ఆళ్లగడ్డలో..



ప్యాపిలిలో..



ముత్యాలపాడు బాలికల ఉన్నత పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు



కోవెలకుంట్లలో..




వెంకటనాయునిపల్లెలో.. బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ



సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పిరమిడ్ విన్యాసం

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు: డీఎస్పీ

డోన్(రూరల్), ఆగస్టు 15: పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు డోన్ డీఎస్పీ పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని పాతబస్టాండు నుంచి కొత్తబస్టాండు ప్రధాన రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్న దుకాణాలను, తోపుడు బండ్లను, ద్విచక్రవాహనాలను ఆయన పరిశీలించారు. పట్టణ సీఐ ఇంతియాజ్ బాషాతో కలిసి ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. పట్టణంలోని బేతంచెర్ల ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నట్లు డీఎస్పీ దృష్టికి పలువురు తీసుకువచ్చారు. పట్టణంలో నడిబొడ్డులో రెండు రైల్వే గేట్లు ఉండటం, ప్రధాన రోడ్లు వెడల్పు లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు డీఎస్పీ దృష్టికి వచ్చింది. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.

డీఎస్పీని కలిసిన జనసేన నాయకులు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన డోన్ డీఎస్పీ పి.శ్రీనివాసులును డోన్ జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం డోన్ జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ గడ్డం బ్రహ్మం డీఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

డీఎస్పీని కలిసిన టీడీపీ నాయకులు

డోన్: డోన్ డీఎస్పీ శ్రీనివాసులును పలువురు టీడీపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసులును టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి విజయభట్టు, కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అభిరెడ్డిపల్లె గోవిందు తదితరులు కలిసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



డోన్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద దుకాణాలను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

చాగలమర్రి, ఆగస్టు 15: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పాఠశాల విద్యాకమిటీ అధ్యక్షుడు ఉసేన్‌సా అన్నారు. గురువారం చాగలమర్రి బాలికోన్నత పాఠశాలలో బాలికలకు మధ్యాహ్న భోజనం చేసేందుకు 60 స్టీల్ ప్లేట్లను పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. హెచ్‌ఎం విజయలక్ష్మి, తెలుగు యువత అధ్యక్షుడ మాబులాల్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ముస్లింల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

కొలిమిగుండ్ల, ఆగస్టు 15: మండలంలోని గ్రామాల్లో ముస్లింల ఐక్యతతో మెలిగితేనే ముస్లిం, మైనారిటీల సమస్యలు పరిష్కారమవుతాయని కొలిమిగుండ్ల మండల ప్రభుత్వ ఖాజీ ఖాదర్‌వలి పేర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్లలోని మసీదు ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ముస్లింల సమస్యలు, భవిష్యత్ ప్రణాళికపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌ఖాన్, బుడేన్‌సాహెబ్, ఎండి బ్రదర్స్, బెలుం దస్తగిరి పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లకు సొంత భవనాలు నిర్మించాలి

డోన్(రూరల్), ఆగస్టు 15: డోన్ నియోజకవర్గ ప్రాంతంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శివన్న డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో అధిక శాతం అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అద్దె భవనాల్లో అరకొర సౌకర్యాల మధ్య అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్‌ఎఫ్ నాయకులు మనోహర్‌బాబు, గోపి తదితరులు ఉన్నారు.

చిన్నారికి ఆర్థిక సాయం

కోవెలకుంట్ల, ఆగస్టు 15: సంజామల మండలం ముక్కమల గ్రామానికి చెందిన సుకన్య అనే చిన్నారి కాలేయ వ్యాధితో బాధపడుతోంది. ఈ సమాచారం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ పత్తి సురేశ్ బాబు ఆధ్వర్యంలో సుకన్య కుటుంబ సభ్యులకు గురువారం కోవెలకుంట్ల జనసేన కార్యాలయంలో రూ.20వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో భాస్కర్, గురప్ప, కిట్టు, బోధనం, ఓబులేసు, విజయ్, పెద్దయ్య, షేక్షావలి పాల్గొన్నారు.